నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, ఆదివారం 28 జనవరి 2024 | MAHABUBNAGAR NARAYANPET

పెంట్లవెల్లిలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చెదరని విశ్వాసం వీగిన అవిశ్వాసం

- పెంట్లవెల్లి విండో అవిశ్వాసానికి ముగిసిన సమయం
- కాంగ్రెస్ ప్రలోభాలకు ఆశపడని బీఆర్ఎస్ డైరెక్టర్లు
- డైరెక్టర్లు ఎవరూ రాకపోవడంతో పాత సొసైటే కంటిన్యూ..
- చైర్మన్‌గా విజయరామారావు కొనసాగేలా ఉత్తర్వులు
- అధికార పార్టీకి చెంపపెట్టు

పెంట్లవెల్లి, జనవరి 27 : కాంగ్రెస్‌కు చుక్కెదురైంది. అధికార పార్టీ నాయకులు కొద్ది రోజుల కిందట ప్రవేశపెట్టిన పెంట్లవెల్లి సింగిల్‌విండో సొసైటీ చైర్మన్ అవిశ్వాస తీర్మానం అట్టర్‌ఫ్లాప్ అయ్యింది. శనివారం సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రక్రియ వీగిపోయింది. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు అధికార దాహంతో విండో పీఠంపై కన్నేశారు. ఎలాగైనా డైరెక్టర్లను తమ వైపు తిప్పుకోవాలని ప్రయత్నించారు. కానీ డైరెక్టర్లు మాత్రం ప్రలోభాలకు గురిచేసినా.. కేసీఆర్ చూపిన ఉద్యమ స్ఫూర్తితోపాటు కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి వెన్నంటే ఉండి ధైర్యం నూరిపోశారు. సహకార సంఘానికి మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉన్నారు. బీఆర్ఎస్‌కు సంబంధించి ఎనిమిది మంది ఉండగా.. కాంగ్రెస్‌కు చెందిన వారు ఐదుగురు ఉన్నారు. అయితే బీఆర్ఎస్‌లో ముగ్గురికి డబ్బులు ఆశచూపి తమ వైపు తిప్పుకోవాలని ప్రయత్నించారు. ఇందులో భాగంగా వారం కిందట అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నట్లు జిల్లా కేంద్రంలోని డీసీవో పాత్యానాయక్‌కు కాపీని అందించారు. కాగా, శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు అవిశ్వాసానికి కాల వ్యవధి నిర్ణయించారు. గడువులోగా ఎవరూ రాకపోవడంతో అనంతరం మీడియా సమావేశం నిర్వహించి అవిశ్వాసం వీగినట్లు డీసీవో ప్రకటించారు. పాత చైర్మన్ విజయరామారావునే కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వు లు జారీ చేశారు. హస్తం పార్టీ కుతంత్రా న్ని బీఆర్ఎస్ నేతలు తిప్పికొట్టారు. దీంతో జూపల్లికి చేదు అనుభవం ఎదురైంది.

బీఆర్ఎస్ సంబురాలు

సహకార సంఘానికి ప్రవేశపెట్టిన అవిశ్వాసం వీగడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాల్లో మునిగిపోయారు. ప్రజా పాలన అంటూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పామని పలువురు నాయకులు పేర్కొన్నారు. పెంట్లవెల్లి మండలంలో ప్రజాప్రతినిధులు చూపిన తెగువ రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మొదలు కానున్నట్లు రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు. కాగా, అవిశ్వాస తీర్మానం అట్టర్ ఫ్లాప్ కావడంతో సింగిల్ విండో సొసైటీ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు పటాకులు కాల్చుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని 'కాంగ్రెస్'కు తగిన గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో కొండూరు, మల్లేశ్వరం ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, ఈశ్వరికుమారి, తడకలవారి తండా సర్పంచ్ దేవమ్మ, నాయకులు నరసింహ, రామచంద్రనాయుడు, కురుమయ్య, కురుమూర్తి, వెంకటస్వామి, రాముడు, భూపతి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏమార్చేస్తారు!

సైబర్ ముప్పు.. పారాహుషారు మస్ట్..

తలుపులు బద్ధలు కొట్టాల్సిన పనిలేదు.. తాళాలు పగులగొట్టాల్సిన అవసరమే రాదు.. అసలు కాలు బయట పెట్టకుండానే కావాల్సినంత దోచేసు కోవడంలో సైబర్ నేరగాళ్లు ఆరితేరారు. కంప్యూటర్ జ్ఞానంతో.. నాలుగు మాయమాటలు చెప్పగలిగిన నేర్పుతో సరిహద్దులతో సంబంధం లేకుండా బ్యాంకు తాళాలు కొల్లగొట్టేస్తున్నారు. 2022లో దేశంలో సైబర్ నేరగాళ్లు రూ.లక్ష కోట్లకు పైగా దోచుకున్నట్లు అంచనా. బ్యాంకులు సాఫ్ట్‌వేర్ సంస్థలే కాదు గ్రామీణ ప్రాంతాల్లోని వారు సైతం సైబర్ నేరాల బారిన పడుతున్నారు. ఇంటర్‌నెట్ వాడకంతోపాటు కేటుగాళ్ల పరిధి పెరుగుతోంది. వారికి చిక్కకుండా మనం ఎంత అప్రమత్తంగా ఉండాలో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

– మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 27

వాయిస్ క్లోనింగ్‌తో మోసాలు..

క్రెడిట్ కార్డు, సిమ్ కార్డుల క్లోనింగ్ దశలను దాటిపోయిన నేరగాళ్లు వాయిస్ క్లోనింగ్‌కు పాల్పడుతున్నారు. ఇటీవల ఇంగ్లాండ్‌లో ప్రైవేట్ సంస్థకు చెందిన సీఈవో గొంతు క్లోనింగ్ చేశారు. అచ్చం ఆయనలా మాట్లాడి పలానా సంస్థకు బకాయిలు చెల్లించాలని చెబుతూ అకౌంట్స్ అధికారిని బురిడి కొట్టించి రూ.కోట్లు కొల్లగొట్టారు. డబ్బు బదిలీ చేసిన సిబ్బంది ఆ తర్వాత విషయం తెలిసి నివ్వెరపోయారు. వ్యాపార సంస్థలే లక్ష్యంగా ఈ తరహా మోసాలు సాగుతున్నాయి. రాబోయే రోజుల్లో కుమారుడు మాట్లాడుతున్నట్లు తండ్రికి ఫోన్ చేసి డబ్బులు అడగొచ్చు. ఇప్పటికే ప్రముఖుల పేరుతో ఫేస్‌బుక్ ఖాతాలు తెరిచి పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న ఉదంతాలు నమోదవుతున్నాయి.

బహుమతి వచ్చిందంటూ..

బహుమతి వచ్చిందని ఈ మెయిల్ ద్వారా చేసే మోసం, అదే తరహాలో ఫోన్ చేసి మోసగిస్తే ఇప్పుడు కొత్తరకం మోసం వెలుగులోకి వచ్చింది. అదే ఈ పద్ధతిలో క్రెడిట్ కార్డు రివార్డు పాయింట్లు పొందాలంటే ఈ దిగువ లింక్‌ను క్లిక్ చేయాలని సంక్షిప్త సందేశం వస్తుంది. ఆశతో దాన్ని క్లిక్ చేస్తే తెరపై చిన్న పట్టిక కనిపిస్తుంది. క్రెడిట్ కార్డు నెంబరు, వినియోగదారుడి పేరు, కార్డు గడువు ముగిసే తేదీ, సీవీవీ నెంబర్ పేర్కొనాలని, అప్పుడే పాయింట్లు వస్తాయని సందేశం కనిపిస్తుంది. అన్ని నమోదు చేశాక మీకు ఒక పిన్ నెంబరు వస్తుందని దాన్ని కస్టమర్‌కేర్ నుంచి ఫోన్ చేసే వారికి చెప్పాలని అప్పుడే పాయింట్లు వస్తాయని సందేశం కనిపిస్తుంది. రికార్డు పాయింట్లు ఆశతో వారి ఉచ్చులో పడితే మీ క్రెడిట్ కార్డు ఖాళీ అవుతుంది.

అప్రమత్తంగా ఉండాలి..

సైబర్ నేరగాళ్లను కట్టడి చేసేందుకు పోలీసుశాఖ నిఘా ఉంచింది. సైబర్ నేరగాళ్ల బారినపడి వ్యక్తులే కాదు. పెద్ద పెద్ద సంస్థలు, బ్యాంకులు భారీగా నష్టపోతున్నాయి. వీరినుంచి తమను తాము కాపాడుకోవాలంటే ఎవరికి వారు జాగ్రత్తగా ఉండాల్సిందే. సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి. డబ్బులావాదేవీలకు సంబంధించి ప్రతి విషయాన్ని ఒకటికి రెండుసార్లు నిర్ధారించుకోవాలి. ప్రజలు తమ బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోవద్దు.

- హర్షవర్ధన్, మహబూబ్‌నగర్ ఎస్పీ

అడగ్గానే డబ్బులు పంపొద్దు..

కుటుంబ సభ్యులైనా, కార్యాలయ సిబ్బంది అయినా ఫోన్లో డబ్బు అడగ్గానే బదిలీ చేయవద్దు. మళ్లీ ఒకసారి వారి నెంబర్లకు ఫోన్ చేసి నిర్ధారించుకోవాలి. ఫోన్‌లో వచ్చిన ఆదేశాలు విజ్ఞప్తుల ఆధారంగా పెద్ద మొత్తంలో నిధులు అసలే పంపించొద్దు.

కార్డు వివరాలు నమోదు చేయొద్దు..

రివార్డు పాయింట్ల కోసం ఏ బ్యాంక్ కూడా లింకులు పంపదు. ఒకవేళ ఎవరైనా లింకులు పంపినా.. ఎట్టి పరిస్థితుల్లో క్రెడిట్ కార్డు వివరాలు నింపొద్దు. సీవీవీ నెంబర్ ఎవరికీ చెప్పొద్దు. పిన్ వినియోగదారుడి సొంతం.

- జాగ్రత్తగా లేకుంటే ఖాతాల్లో ఎంతున్నా ఖాళీయే..
- మాటలతో మభ్యపెట్టి తాపీగా రూ.కోట్లు కొట్టేస్తారు
- బహుమతుల పేరుతో బురిడీ కొట్టించే యత్నం
- ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు

కంప్యూటర్లు జాగ్రత్త..

వ్యాపార లావాదేవీలు నిర్వహించేవారు, తమ కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్‌లు, ఫోన్లు అత్యంత భద్రంగా చూసుకోవాలి. సమాచార చౌర్యానికి పాల్పడే యాప్‌లు ఉంటాయి. వాటిని డౌన్‌లోడ్ చేసుకుంటే కీలక సమాచారం దొంగలపాలైనట్లే, నగదు లావాదేవీలను ఇరు వర్గాలూ ఫోన్‌లో సంప్రదించి నిర్ధారణ చేసుకోవాలి.

ఖాతా మార్చి.. ఏ మార్చి..

వ్యాపార సంస్థకు సరుకులు సరఫరా చేసే డీలర్లు సమాచారాన్ని చౌర్యం చేస్తూ నేరాలకు పాల్పడుతున్నారు. తొలుత డీలర్ మెయిల్‌లోకి చొరబడి. సరుకులు కొనుగోలు చేసిన సంస్థకు ఈ నెంబర్ పంపుతారు. అనివార్య కారణాల వల్ల బ్యాంకు ఖాతా మార్చుకున్నామని, తమకు రావాల్సిన బకాయిని కొత్త ఖాతాకు బదిలీ చేయాలని అందులో పేర్కొంటారు. తమకు తెలిసిన డీలర్ ఈ మెయిల్, చిరునామా నుంచే మెయిల్ రావడంతో సంస్థ సిబ్బంది నిజమేనని నమ్మి.. ఆ మేరకు కొత్త ఖాతాకు నగదు బదిలీ చేసి మోసపోతున్నారు.

కేవైసీ.. వారికి ఓ వరం..

ఖాతాదారుడి గురించి తెలుసుకునేందుకు బ్యాంకులు పాటిస్తున్న కేవైసీ నిబంధన సైబర్ నేరగాళ్లకు ఓ వరమైంది. వినియోగదారులకు ఫోన్ చేసి కేవైసీ వివరాలు నమోదు చేయాలని, లేకపోతే సేవలు నిలిపివేస్తామంటారు. వివరాల నమోదుకు లింకు పంపుతారు. దాన్ని తెరవగానే కంప్యూటర్ ఎనీడెస్క్ వంటి సాఫ్ట్‌వేర్లు లోడ్ అవుతాయి. ఆ క్షణం నుంచి మీ ఫోన్ నేరగాళ్ల అధీనంలోకి వెళ్లినట్లే. కేవైసీ అప్‌డేట్‌తో డెబిట్, క్రెడిట్ కార్డు నెంబర్లతోపాటు సీవీవీ నెంబర్‌నూ నమోదు చేయాలంటారు. అప్పటికే బాధితుల ఫోన్ నేరగాళ్ల ఆధీనంలో ఉంటుంది. కాబట్టి దానికి వచ్చే ఓటీపీలు వారికి కనిపిస్తుంటాయి. వాటితో ఖాతాల్లోని డబ్బులను దోచేస్తారు.

వాహనాలు కొంటామంటూ..

వాహనం అమ్ముతాం.. అని మనం ఆన్‌లైన్‌లో ప్రకటన పెట్టగానే సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు. తాము కొంటామంటారు. వాహనం ఆర్సీ, యజమాని ఆధార్ కార్డు వంటివి పంపాలని కోరతారు. ఆ తర్వాత ఓ రూ.10 వేలు అడ్వాన్సు ఇస్తున్నానంటూ నేరగాడు ఒక కోడ్ పంపుతాడు. దాన్ని తెరిస్తే డబ్బు జమ అవుతుందంటాడు. అమ్మకం దారు ఆ క్యూఆర్‌కోడ్ తెరవగానే లావాదేవి కొనసాగించాలా? అని అడుగుతుంది. డబ్బు జమ అవుతుంది. కదా అని వాహనం యజమాని సరే అంటాడు. ఆ వెంటనే అతని ఫోన్‌లో ఉన్న యూపీఐ యాప్ ద్వారా రూ.10 వేలు సైబర్ నేరగాడి ఖాతాలో జమ అ వుతాయి. ఆ విషయం సైబర్ నేరగాడికి చెబితే పొరపా టు జరిగిందని, రూ.10 వేలకు మరో రూ.10 వేలు క లిపి మొత్తం రూ.20 వేలు ఇస్తానని చెబుతూ మరో క్యూఆర్‌కోడ్ పంపుతాడు. దాన్ని తెరిస్తే మరో రూ.20 వేలు గల్లంతయినట్లే. ఈ కథ అంతటితో ముగిసిపోదు. ఆర్సీ, ఆధార్ కార్డు వివరాలతో మరో మోసానికి తెర లేపుతారు. కనుక సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎవరికి వారు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది.

పాలమూరు 'హస్త'గతం

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 27 : మహబూబ్‌నగర్ పురపాలికలో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. బీఆర్ఎస్ చైర్మన్ కొరమోని నర్సింహులు, వైస్ చైర్మన్ తాటి గణేశ్‌పై కాంగ్రెస్ పెట్టిన అవిశ్వాసానికి అనుకూలంగా సభ్యులు మద్దతు తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సభ్యులతోపాటు అవిశ్వాసానికి మద్దతు ఇస్తున్న బీఆర్ఎస్ అసంతృప్తి కౌన్సిలర్లు, బీజేపీ, ఎంఐఎం సభ్యులు క్యాంప్ నుంచి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కలెక్టర్ రవినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవిశ్వాస ఓటింగ్‌కు 49 మంది సభ్యులున్న మున్సిపాలిటీలో 35 మంది హాజరుకాగా, బీఆర్ఎస్‌కు చెందిన 14 మంది గైర్హాజరయ్యారు. ఎక్స్‌అఫీషియో సభ్యులైన ఎమ్మెల్యేతో కలుపుకొని 36 మంది అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేశారు. కొత్త చైర్మన్, వైస్ చైర్మన్లకు ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసిన తర్వాత ఎన్నిక నిర్వహించనున్నారు. వారం రోజులుగా జరిగిన ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

- ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తాం..
- విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి
- రెవెన్యూ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరరా జనర్సింహ

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ, చిత్రంలో ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా

అభివృద్ధి పథంలో నడిపిస్తాం

గద్వాల, జనవరి 27 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో విద్య, వైద్య, ఇరిగేషన్, నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జెడ్పీచైర్ పర్సన్ సరిత, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములకు సంబంధించి రికార్డులు ఉండాలన్నారు. దవాఖానల్లో అందుతున్న వైద్యం, రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ప్రాజెక్టులు, సాగునీటి వివరాలపై ఆరా తీశారు. మూడేండ్లల్లో ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారని ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగారు. గట్టు ఎత్తిపోతల, జూరాల ప్రాజెక్టు, నెట్టెంపాడు, ఆర్డీఎస్ ప్రాజెక్టులకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలని ఆదేశించారు. రైతులు, ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని కలెక్టర్‌కు సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పని చేసి ప్రభుత్వానికి, జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. విద్య, వైద్యంపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. రెవెన్యూ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిది మంది దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ చేశారు. సమావేశంలో కలెక్టర్ సంతోష్, ఆర్డీవో చంద్రకళ, అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బండ్ల

జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి దామోదర రాజనర్సింహను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. దౌదర్‌పల్లి దర్గా శివారులో నిర్మిస్తున్న 300 పడకల దవాఖాన నిర్మాణ పనులను మంత్రితో కలిసి పరిశీలించారు. పనులు చివరి దశకు వచ్చాయని, మౌలిక వసతుల కల్పనకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. కాగా, బీపీఎల్ కింద పట్టాలు పొందిన లబ్ధిదారులు మంత్రిని కలిశారు. తమకిచ్చిన స్థలంలో దవాఖాన, కళాశాలల నిర్మాణం చేపట్టారని, కానీ తమకు ఇప్పటివరకు స్థలం చూపలేదన్నారు. లబ్ధిదారులకు న్యాయం చేస్తామని, దవాఖాన నిర్మాణానికి సహకరించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ కేశవ్, మాజీ మంత్రి చిన్నారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీలు రాజారెడ్డి, ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీలు ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, నాయకులు కృష్ణారెడ్డి, రామన్‌గౌడ్, రాజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోగుళాంబ సాక్షిగా ఆరు గ్యారెంటీల అమలు

ఉండవెల్లి/ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 27 : జోగుళాంబ దేవి సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఐదో శక్తిపీఠమైన అలంపూర్‌లోని జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర ఆలయాలను మంత్రి దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను వివరించి తీర్థప్రసాదాలు అందించి సన్మానించారు. అనంతరం అలంపూర్ చౌరస్తాలో నూతన వంద పడకల దవాఖాన భవనాన్ని ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, కలెక్టర్ సంతోష్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. జనరల్ వార్డు, ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్లి కల్పించాల్సిన వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వైద్యులు, సిబ్బందిని నియమించి వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అలాగే ఎర్రవల్లి చౌరస్తా మండల నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ రవితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల్లో రెండు అమలు చేశామని, మిగిలినవి అమలు చేస్తామన్నారు. వారి వెంట డీఎంహెచ్‌వో శశికళ, అలంపూర్ దవాఖాన సూపరింటెండెంట్ సయ్యద్‌బాషా, తాసీల్దార్లు వెంకట్రావు, నందిని, నాయకులు ఉన్నారు.

నినాదాలతో మంత్రి అసహనం

జోగుళాంబ ఆలయాలను మంత్రి రాజనర్సింహ దర్శించుకున్న అనంతరం కాంగ్రెస్ శ్రేణులు జై సంపత్, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి వర్గీయులు జై చల్లా అంటూ నినదించారు. దీంతో మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర అసహనానికి గురయ్యారు. ఆలయ పరిసరాల్లో నినాదాలు ఎందుకు చేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలను నిలువరించారు.



మంత్రికి పూలబొకే అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల

కాంగ్రెస్‌పై సన్నగిల్లిన నమ్మకం

- మోసపూరితహా మీలను ప్రజల్లోకితీ సుకెళ్తాం
- 24గం టలపాటు కార్యకర్తలకు అండగా ఉంటాం
- ఎన్నికల వేళదుష్ప్ర చారానికి అడ్డుకట్టవేయ లేకపోయాం
- మాజీమ ంత్రినిరం జన్‌రెడ్డి
- నియోజకవర్గనే తలతో సమీక్ష సమావేశం
- హాజరైనమా జీ ఎంపీ రావుల



సమావేశంలో మాట్లాడుతున్నమా జీమ ంత్రిని రంజన్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

వనపర్తి, జనవరి 27 : మోసపూరిత హామీలతో కాంగ్రెస్ సర్కారుపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో శనివారం మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యకర్తల సమస్యలు, రానున్న పార్లమెంట్ ఎన్నికల వ్యూహరచనలపై అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రవేశపెట్టిందని, వీటిపై ప్రజలకు పూర్తి అవగాహన వచ్చిందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజాక్షేత్రంలో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కేసీఆరే మళ్లీ సీఎం కావాలన్న ఆకాంక్ష మొదలైందన్నారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తనతోపాటు రావుల చంద్రశేఖర్‌రెడ్డి కూడా 24 గంటలపాటు అందుబాటులో ఉంటారని భరోసా కల్పించారు. సుదీర్ఘ పోరాటం తరువాత సాధించిన తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి చేశాక కేవలం కాంగ్రెస్ నేతలు, సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేయడంతోనే పార్టీకి తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని పచ్చని మాగాణిగా మార్చగలిగామన్నారు. ఎవరూ ఊహించని విధంగా పట్టణ రూపురేఖలు మార్చామన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరవేస్తే విజయం సాధిస్తామనుకున్నామని, కానీ చేసిన పనిని ప్రజలకు వివరించడంలో వెనుకబడ్డామన్నారు. ప్రతి పల్లె, పట్టణాన్ని 90 శాతం డెవలప్‌మెంట్ చేశామని, మరిన్ని పనులకు కూడా కేసీఆర్ సర్కారు హయాంలో నిధులు మంజూరు చేశామన్నారు. వాటిని పూర్తి చేసేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు నడుం బిగించాలన్నారు. మాజీ ఎంపీ రావుల మాట్లాడుతూ వనపర్తి అభివృద్ధి కోసం నిరంజన్‌రెడ్డి ఎంతగానో కృషి చేశారని, కాంగ్రెస్ నాయకుల దుష్ప్రచారం ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపిందన్నారు. నిరంజన్‌రెడ్డికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. పదవీకాలం ముగుస్తుండడంతో నియోజకవర్గంలోని సర్పంచులను మాజీ మంత్రి, మాజీ ఎంపీ సన్మానించారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేసీఆర్ అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, నాగం తిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీధర్, నియోజకవర్గ సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి, నాయకులు లక్ష్మయ్య, రాములు, వెంకటేశ్, బుచ్చిరెడ్డి, కురుమూర్తియాదవ్, మీడియా కన్వీనర్ అశోక్, నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

అనుమతి లేకుండా పనులు చేపట్టొద్దు

- పది కిలోమీటర్ల మేర ఎకో సెన్సిటివ్ జోన్
- అమ్రాబాద్ పులల అభయారణ్యంలో ఆంక్షలు
- నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్

నాగర్‌కర్నూల్, జనవరి 27 : అమ్రాబాద్ పులుల అభయారణ్యం చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టొద్దని, ఒకవేళ పనులు చేయాల్సి వస్తే జిల్లా ఎకో సెన్సిటివ్ కమిటీ (ఈఎస్‌జెడ్) ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్, కమిటీ చైర్మన్ ఉదయ్‌కుమార్ సూచించారు. శనివారం ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన ఎకో సెన్సిటివ్ జోన్ నిపుణుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లైన్ డిపార్ట్‌మెంట్లు అటవీశాఖ, రెవెన్యూ, వ్యవసాయ, రోడ్లు భవనాలు, నీటి పారుదల, భూ ఖనిజాలు, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు కమిటీ సభ్యులుగా ఉంటారన్నారు. లైన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి జాతీయ పులుల అభయారణ్యం సున్నిత ప్రాంతాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అభయారణ్యం చుట్టూ విస్తరించి ఉన్న రిజర్వ్ ఫారెస్ట్, మిగిలిన అటవీ ప్రాంతం నుంచి 10 కిలోమీటర్ల పరిధి వరకు 1986 పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించారన్నారు. అమ్రాబాద్, పదరలోని అన్ని గ్రామాలు, అచ్చంపేట, బల్మూరు, ఉప్పునుంతల, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, లింగాల మండలాల పరిధిలోని కొన్ని గ్రామాలు ఎకో సెన్సిటివ్ పరిధిలోకి వస్తాయన్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం, చేపల పంట వేసుకోవచ్చని, బ్లాస్టింగ్ చేయడానికి వీల్లేదన్నారు. పనులు చేపట్టాలంటే కమిటీ నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. మైన్స్ అధికారి మాట్లాడుతూ రంగాపూర్ పరిధిలో 2, కొల్లాపూర్ పరిధిలో 1 చొప్పున ఖనిజ కంపెనీలు ఉన్నాయన్నారు. స్పందించిన కలెక్టర్, కమిట